నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం 22 జూన్ 2023

బుక్స్ , యూనిఫామ్ అమ్మే స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బుక్స్ యూనిఫామ్ అమ్మే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. నగరంలో ప్రైమరీ స్కూల్ నుండి హై స్కూల్స్ వరకు బుక్స్, యూనిఫామ్, అడ్మిషన్ ఫీ, డొనేషన్ ఫీ అని ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ... ఫీజు పట్టికలను పెట్టడం కానీ, పేరెంట్స్ కమిటీలను ఏర్పాటు గానీ గాలికి వదిలేసి, విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకుంటామని సర్క్యులర్ జారీ చేసిన లెక్క చెయ్యకపోవడం విడ్డూరమన్నారు. నిబంధలను ఉల్లంఘించే విద్యాంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు గణేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు కావాలి

స్పీకర్‌ను కోరిన సులేమాన్‌నగర్ సర్పంచ్

నవతెలంగాణ-వర్ని


స్పీకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ షేక్ ఖాదర్

సులేమాన్ నగర్ ఉర్దూ మీడియం పాఠశాల లో ఉపాధ్యాయులు కావాలని సులేమాన్ నగర్ సర్పంచ్ షేక్ ఖాదర్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు షేక్ హబీబ్ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ని బాన్సువాడలోని ఆయన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించి విద్య శాఖ అధికారులతో మాట్లాడి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తానని తెలిపిన్నట్లు వారు చెప్పారు. వారితో పాటు పలువురు గ్రామ పెద్దలు ఉన్నారు.

ఆర్టీవో చెక్‌పోస్టు.. ప్రమాదాలకు అడ్డా..

- ఎదురుగా వచ్చి లారీ ఆపుతున్న బ్రోకర్లు
- సడన్ బ్రేక్ వేస్తుండటంతో వెనుక నుంచి వచ్చిన వాహనదారులకు తరుచూ ప్రమాదాలు
- ఇప్పటికే ఐదుగురు మృత్యువాత.. వందలాది మందికి గాయాలు
- డెంజర్ జోన్‌గా మారిన ఆర్టీవో చెక్‌పోస్ట్
- చెక్‌పోస్ట్‌లో బ్రోకర్లతో పనేంటి..?


చెక్‌పోస్టు వద్ద నిలిచిన లారీలు..


రాత్రి వేళల్లో టార్చ్‌లైట్ పట్టుకొని లారీలు ఆపుతున్న బ్రోకర్‌లు

నవతెలంగాణ-భిక్కనూర్

అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన ఆర్టీవో చెక్‌పోస్టు.. ప్రమాదాలకు అడ్డాగా మారింది. వేగంగా వెళ్తున్న లారీల ముందుకు బ్రోకర్‌లు అడ్డుగా వస్తుండటంతో లారీ డ్రైవర్‌లు సడెన్ బ్రేక్‌లు వేస్తున్నారు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పలువురు మృత్యువాత సైతం పడినా.. లారీల చెకింగ్ తీరు మారడం లేదు. దీంతో పాటు అనేక అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నా.. పట్టించుకునే వారే లేరు.

కామారెడ్డి జిల్లాలో భిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న ఆర్టీవో చెక్‌పోస్ట్ ప్రమాదాలకు కేరాఫ్‌గా మారింది. అసలే జాతీయ రహదారి. వాహనాలు రయ్ మంటూ దూసుకెళ్తుంటాయి. అలాంటి సమయంలో లారీలను ఆపేందుకు బ్రోకర్‌లు నేరుగా రోడ్డు మీదకు వస్తున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ఆర్టీవో అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాద సూచిక బోర్డులు, రోడ్డుపై రేడియం స్టిక్కర్లు తదితర రక్షణ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ప్రమాదాలలో ఎవరెలా పోతే మాకేంటి అన్నట్లు వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

సడెన్ బ్రేక్‌తో డేంజర్ జోన్‌గా ఆర్టీవో చెక్ పోస్ట్

చెక్ పోస్ట్ వద్ద ఉన్న బ్రోకర్లు లారీలకు ఎదురుగా రావడం కారణంగా లారీ డ్రైవర్లు సడన్ గా లారీలు బ్రేక్ వేస్తున్నారు. ఈ సందర్భంగా వెనుక నుండి వస్తున్న వాహనాలు కంట్రోల్ తప్పి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత బ్రోకర్లు తమకు ఏమీ తెలియనట్టు అక్కడ నుండి వెళ్ళిపోతున్నారు. ప్రమాదాలకు చెక్‌పోస్ట్ వద్ద ఉన్న బ్రోకర్ల కారణమని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు చెక్ పోస్టు వద్ద చోటుచేసుకున్న ప్రమాదాల్లో ఐదుగురు మృత్యువాత పడగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

చెక్ పోస్ట్ లో బ్రోకర్లతో పని ఏంటి..?

ఆర్టీవో చెక్ పోస్ట్ వద్ద ఆగిన లారీల కంటే లారీలను ఆపవలసిన బ్రోకర్లు ఎక్కువగా ఉంటారు. ఈ బ్రోకర్లు ఉదయం లారీలకు ఎదురుగా వెళ్లి ఆపడం, రాత్రి సమయంలో లారీలకు టార్చ్ లైట్ వేసి మరీ ఆపుతున్నారు. చెక్ పోస్ట్ వద్ద ఆర్టీవో అధికారులు లారీలను చెక్ చేయాలి కాని ఈ చెక్ పోస్ట్ వద్ద బ్రోకర్లు లారీలను చెక్ చేయడం, లారీలను ఆపి డబ్బులు వసూలు చేయడం పరిపాటిగా సాగుతుంది.

బ్రోకర్ల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులలో చలనం లేదు. అసలు ఆర్టీవో చెక్ పోస్ట్ వద్ద బ్రోకర్లతో పని ఏంటి..? లారీలకు ఎదురుగా వెళ్లి, రాత్రి సమయంలో టార్చ్ లైట్ వేసి లారీలను ఆపవలసిన అవసరం ఏంటి అని వాహనదారులు, ప్రమాదాల నుండి తప్పించుకున్న బాధితులు, ప్రమాదాలకు గురై చనిపోయిన బంధువులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి చెక్ పోస్ట్ వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, లారీలకు ఎదురుగా వెళ్లి, రాత్రి సమయంలో టార్చ్ లైట్ వేసి లారీలను ఆపుతున్న బ్రోకర్లపై కేసుల నమోదు చేయాలని వాహనదారులు, బాధితులు ఆరోపిస్తున్నారు.



యోగాసనాలు వేస్తున్న ఎస్పీ, అడిషనల్ కలెక్టర్, పలువురు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిజామాబాద్ ఫీల్డ్ ఆఫీస్, పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని యోగ భవనంలో బుధవారం ఉదయం తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా ఎస్పీ మాట్లాడారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా జీవించాలంటే యోగ ఉత్తమమైన సాధనం అన్నారు. మానవులు ఉదయం లేవగానే మంచి ఆలోచనలు రావడానికి యోగా దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్య పరిరక్షణ జరుగుతుందని తెలిపారు. ఎలాంటి వ్యాధులు దరిచేరవని సూచించారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, నిజామాబాద్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కే. శ్రీనివాసరావు, యోగ గురువులు అంజయ్య, రామ్ రెడ్డి, అనిల్ కుమార్, అంతిరెడ్డి వివిధ రకాల ఆసనాలు చేశారు. కామారెడ్డి పట్టణంలో ఉచితంగా యోగ శిక్షణ ఇచ్చిన గురువులకు ఈ సందర్భంగా శాలువలతో సన్మానించారు. జిల్లా టీఎన్జీవో ఎస్ అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి బి. సాయిలు, జిల్లా యోగా అసోసియేషన్ ప్రతినిధులు రఘు కుమార్, అంజయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


యోగాసనాలు వేస్తున్న పలువురు

మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్మహత్య

- అప్పల బాధతో ఉరేసుకొని బలవన్మరణం

నవతెలంగాణ-భిక్కనూర్



ఉరివేసుకొని మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతు రెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని అంతంపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం అప్పుల బాధ భరించలేక, జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి బయటకు వెళ్లి వస్తానని కుటుంబీకులకు చెప్పి వ్యవసాయ బావి వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో వ్యవసాయ బావి వద్ద వెళ్లి చూడగా ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విషయం తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి భగవంతు రెడ్డిని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న ప్రజా ప్రతినిధులు మార్కెట్ కమిటీ చైర్మన్ స్వగ్రామానికి చేరుకొని అంతక్రియలు పాల్గొన్నారు.

నాగన్నగారి బావిలో యోగా డే


నాగన్నగారి బావి మెట్ల వద్ద యోగ చేస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో గల కాకతీయుల కాలం నాటి చారిత్రక కట్టడం నాగన్న గారి బావిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల చెందిన వందమంది విద్యార్థినులతో యోగ నిర్వహించారు. దీంతో పాటు మండలంలోని మోతే, నల్లమడుగు, భవానిపేట్, జల్దిపల్లి, బానాపూర్, కన్నాపూర్, కోమటిపల్లి తదితర పాఠశాలల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల్‌రెడ్డి, కస్తూర్బా ప్రిన్సిపల్ వాసంతి, మండల రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శ్రీకాంత్ మైనార్టీ పాఠశాల ప్రిన్సిపల్ వెంకట రాములు, బీసీ గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, ప్రధానోపాధ్యాయులు, దామోదర్, జయపాల్ రెడ్డి, సాయన్న, నాగరాజు, నవీన్ కుమార్, రమేష్, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, సుమలత ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

బాలికపై లైంగికదాడి

- అధికార పార్టీ నాయకుడి నిర్వాకం
- పార్టీ నుంచి సస్పెన్షన్
- నిందితుడిని ఉరి తీయాలని ఎమ్మెల్యే డిమాండ్

నవతెలంగాణ-బోధన్



అభం శుభం తెలియని బాలికపై బీఆర్ఎస్ అధికార పార్టీ నాయకుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ దారుణ ఘటన నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో బుధవారం తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మునిసిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణకు సోదరుడైన రవీందర్ పట్టణంలోని ఓ కాలనీలో 13 ఏళ్ల బాలికపై దారుణంగా లైంగికదాడికి పాల్పడ్డాడు.

ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ హుటాహుటిన బాధిత బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయిన రవీందర్ 13 సంవత్సరాల బాలికపై ఘోరంగా దారుణానికి పాల్పడడం సహించరానిదని మండిపడ్డారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలికపై దారుణానికి పాల్పడడం సమాజం సహించరానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారికి సమాజంలో ఉండే హక్కు లేదన్నారు. బాలికపై లైంగికదాడి చేయడమే కాకుండా నిందితుడి సోదరుడు బీఆర్ఎస్ పార్టీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అయినా రాధాకృష్ణ బాధిత బాలిక కుటుంబానికి వెళ్లి బెదిరించడం జరిగిందని అతనిపై కూడా కఠినమైన చర్యలు తీసుకునేలా పోలీసులు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నిందితుడిని కఠినంగా శిక్షించి ఉరితీయాలని పోలీసులను కోరారు. బాలిక కుటుంబానికి తన సతీమణి ఆయేషా ట్రస్టు ద్వారా నెలకు 6 వేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని, బాలిక కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ భరోసా కల్పించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నామని, అనంతరం నిందితునిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బోధన్ పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.

పార్టీ నుండి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సస్పెండ్

బోధన్ పట్టణంలో 13 సంవత్సరాల మైనర్ బాలికపై మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ సోదరుడైన రవీందర్ దారుణంగా అత్యాచారానికి పాల్పడడంతో ఈ ఘటనను తీవ్రంగ పరిగణించిన ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణను, అతని సోదరుడు రవీందర్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

దేశం గర్వ పడేలా రాష్ట్రం అభివృద్ధి

- ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నవతెలంగాణ-జుక్కల్

తెలంగాణ రాష్ట్రం దేశం గర్వ పడేలా అభివృద్ధి బాటలో కొనసాగుతోందని ఎమ్మెలే హన్మంత్ షిండే, ఎంపి బిబి పాటీల్ అన్నారు. బుధవారం జుక్కల్ మండలంలోని సిద్ధాపూర్ నుండి మైబాపూర్ వరకు రూపాయలు రెండు కోట్ల నలుభై లక్షల వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం మైబాపూర్ సర్పంచ్ జాదవ్ సంజీవ్ అధ్యక్షతన సభ నిర్వహించారు. గ్రామస్తులనుద్దేశించి ఎంపి మాట్లాడుతూ రూర్బన్ పథకంలో మండలానికి ఒకవంద ఎనభై కోట్లు మంజూరు చేసి పల్లెలను పట్టణాలుగా మార్చేందుకు మారుముల జుక్కల్ అభివృద్ధి పథంలో కొనసాగుతోందని తెలిపారు.

ఎమ్మెల్యే హన్మంత్‌షిండే మాట్లాడుతూ జుక్కల్ మండలంలో ప్రతి గ్రామానికి బీటి రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రెండుగ్రామాల రోడ్లు పెండింగ్‌లో ఉండటంతో నేడు వాటిని మంజూరు చేయించి పనులను ప్రారంభించామని, శ్రీరామ్ నగర్ తండాకు కూడా బీటీ వేస్తామని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తు దేశం గర్వపడేలా ముఖ్యమంత్రి ఆలోచన ఉందని తెలిపారు. అంతకుముందు షాదీముబారక్‌లో మంజూరైన చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెలే, ఎంపి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ సంజీవ్, ఎంపిపి యశోదా నీలుపాటీల్, విండో చైర్మేన్ శివానంద్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నీలుపాటీల్, జాదవ్ శంకర్, గుత్తేదారుడు అనంత్ రావ్, ఆర్అండ్‌బీ డీఈ, ఏఈ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. విద్యుత్ కోసం రీచార్జి చేసుకోవాలి

జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి


సబ్‌స్టేషన్ వద్ద మాజీ మంత్రి షబ్బీరఅలీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-రామారెడ్డి

బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే, విద్యుత్ కోసం రీచార్జిలు చేసుకోవాల్సిన దుస్థితి పడుతుందని, ఇప్పటికే విద్యుత్ సంస్థలను తాకట్టు పెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఆరోపించారు. మండలంలోని మద్దికుంట మర్రి (రెడ్డి పెట్ మద్దికుంట) 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బుధవారం మాజీమంత్రి షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో లో వోల్టేజ్ సమస్య అధిగమించడానికి, ఆనాటి విద్యుత్‌శాఖ మంత్రిగా షబ్బీర్ అలీ ప్రతి రెండు మూడు గ్రామాలకు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి రామారెడ్డి, మద్దికుంట మధ్యలో గల రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయకపోవడం ప్రభుత్వ పనితానానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటివరకు కేజీ టు పిజి, రుణమాఫీ, డబల్ బెడ్ రూమ్ లాంటి అనేక పథకాలను ఎర చూపి అధికారంలోకి వచ్చే ప్రజలను మోసం చేసిన బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో పడ్డాయని అన్నారు. రైతులు కల్లాల్లో కన్నీళ్లు కారిస్తే, బి ఆర్ ఎస్ నాయకులు రైతు వేదికల్లో దావతులు చేసుకుంటూ, ఎంజాయ్ చేయడమేంటని ప్రశ్నించారు. షబ్బీర్ అలీ చేసిన ప్రతి పని వద్ద షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలభిషేకం చేసి, ప్రభుత్వ అసత్య ప్రచారాలను తింపి కొట్టాలని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మాచారెడ్డి మండల్ అధ్యక్షులు గణేష్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సాగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, గజ్జల చిన్నరాజు, బండి ప్రవీణ్, కుమ్మరి శంకర్, ఎండి సల్మాన్, నర్సింగరావు, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలో గురువారం ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏ ఈ సంకీర్త్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి లైన్‌లో చెట్లు పెరగడం కారణంగా చెట్లు కొమ్మలు కోయడం కొరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పట్టణ ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

చేపల పెంపకంతో ఆదాయం

శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేపల పెంపకంపై దృష్టి పెట్టారని చేపల పెంపకం ద్వారా అదనంగా ఆదాయం వస్తుందని జిల్లా శిక్షణ కలెక్టర్ శివేంద్రప్రతాప్ అన్నారు. బుధవారం లింగంపేట్ మండలం మండల సమాఖ్య కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం మండలంలో వివిధ గ్రామాల్లో గ్రౌండింగ్ అయిన చేపల పెంపకం లబ్ధిదారులతో మాట్లాడి వారి కుటుంబ జీవన విధానం, వారి ఆర్థిక సామాజిక పరిస్థితులపై రిపోర్ట్ తయారు చేసుకొని అవగాహన కల్పించారు. శిక్షణ లో భాగంగా ఫిష్ పాండ్ ఆక్టివిటీ పై రిపోర్ట్ తీసుకున్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి చక్కటి అవకాశమన్నారు. మహిళా సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పురుషులతో వ్యాపార రంగాల్లో పోటీ పడడానికి చేపల పెంపకంపై ఆసక్తి కనబరుస్తున్నారని చెప్పారు. అందుకు లింగంపేట్ నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో ఏపియమ్ శ్రీనివాస్, సీసీ మన్సూర్ ఖాన్ లబ్దిదారులు పాల్గొన్నారు.


వివరాలు నోట్ చేసుకుంటున్న శిక్షణ కలెక్టర్

జాలర్ల భద్రతకు లైఫ్ జాకెట్లు అందించాలి

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామికశాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యను బుధవారం గంగపుత మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సోన్‌పేట్ గ్రామ సహకార సంఘం అధ్యక్షులు సోన్ పేట్ నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పడుతున్న బాధలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. చేపలకు వెళ్లే జాలర్ల భద్రతకు లైఫ్ జాకెట్లు అందించాలని కోరగా అందుకువారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. జిల్లా, మండలాల వారిగా సమావేశాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో భద్రతా అవసరాలు తీర్చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సాగర్, బాల్కొండ సొసైటీ మాజీ చైర్మన్ తోపారం గంగారాం, తదితరులు పాల్గొన్నార

నవతెలంగాణ

నిజామాబాద్

2

గురువారం 22 జూన్ 2023

ఒకే దఫాలో రుణమాఫీ చేయాలి.. తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ-నవీపేట్



రైతులకు ఒకే ధఫాలో రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో వీర్ సింగ్ బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్‌సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి విడతలవారీగా రుణమాఫీ చేయడంతో చివరకు రైతుకు ఎలాంటి మాఫీ జరగడంలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకే ధఫాలో రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళి

నవతెలంగాణ-సిరికొండ

తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి, మలి దశల ఉద్యమాలకు వారధి, తెలంగాణ చైతన్య క్రాంతి దీపిక, ప్రొఫెసర్ జయశంకర్ సార్ 12వ వర్ధంతిని సత్యశోధక్ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మొదట ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జల్, జంగల్, జమీన్ నినాదాన్ని లేవదీసి తెలంగాణ ఉద్యమంలో యువతి, యువకులు ప్రజానీకం పాల్గొనేలా చేసి, రాష్ట్ర నిర్మాణానికి అధ్యుడైన జయశంకర్ సార్ చరిత్రలో చిరస్మరణీ యుడని అన్నారు. సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సిరికొండలో నివాళ్లు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

డిచ్‌పల్లి: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఇందల్ వాయి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బాదావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కోనియడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలివేరి దాస్, వైస్ ఎంపీపీ బుసని అంజయ్య, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, సీతారాం, లలితా దాసు, గుర్రం నరేష్, ఎంపీటీసీలు సరిత సుధీర్, సీనియర్ నాయకులు అరటి రఘు, మండల ఉపాధ్యక్షుడు శెట్టి బీరీష్ పాల్గొన్నారు.

నిజామాబాద్‌సిటీ: నగరంలోని కేంద్ర గ్రంథాలయంలో జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచ్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

సాదా సీదాగా మండల సర్వసభ్య సమావేశం

మండల సర్వసభ్య సమావేశాన్ని మునిపల్లి సర్పంచి సాయిరెడ్డి బహిష్కరించి బయటకు వెళ్లిపోయారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కుంచాల విమల రాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల నివేదికలను చదివి వినిపించారు. పంచాయతీరాజ్ శాఖ గ్రామపంచాయతీల గురించి ఎంపీఓ యూసుఫ్ ఖాన్ నివేదిక చదువుతుండగా మధ్యలో సాయిరెడ్డి జోక్యం పంచాయతీలకు రావాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండల సర్వసభ్య సమావేశం నుంచి బహిష్కరిస్తూ వెళ్లిపోయారు. అనంతరం చందా మియాబాగ్ సర్పంచ్ కిషన్ నాయక్ గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు త్వరగా మంజూరు చేసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి ఎంపీడీవో నటరాజ్, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సమస్యలపై నిలదీస్తున్న సర్పంచ్

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-ఎడపల్లి

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణ సౌకర్యం కల్పించాలని, కనీస మద్దతు ధరనున ప్రకటించాలనీ, కల్తీ విత్తన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులు గుమ్ముల గంగాధర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రకాల పంటలకు బీమా పథకాన్ని వర్తింపజేసి నష్టపరిహారం మొత్తం భరించాలన్నారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి నూతన రుణాలు ఇవ్వాలన్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని, సారంగపూర్ ఫ్యాక్టరీని తెరిపించి చెరుకు వితనము ఉచితంగా ఇచ్చి పెట్టుబడులను ఇచ్చి రైతులను కాపాడాలని, పోడు భూములన్నిటికీ పట్టాలివ్వాలి తెలిపారు. కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మల గంగాధర్ రవి రెంజల్ చిన్న పోశెట్టి పల్లికొండ నలుపు సాయిలు కొండ్రా భూమయ్య ఉషం సాయిలు పాల్గొన్నారు.

యూనియన్ సేవలు విలువైనవి



రక్తదానం చేస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్‌కు చేసిన సేవలను చాలా విలువైనవి అని సభ్యులందరు కొనియాడారు. యస్.బి.ఐ. ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జనరల్ మీటింగ్ బుధవారం శ్రీరామ గార్డెన్ లో నిర్వహించారు. ఉద్యోగుల బదిలీలు, ఇతర సమస్యల పై చర్చించారు. స్టాఫ్ యూనియన్ డే సందర్భంగా యూనియన్‌కు చేసిన సేవలను చాలా విలువైనవి అని సభ్యులందరు కొనియాడారు. 20న ప్రధాన కార్యదర్శి తారక్ నాథ్ 19 వ వర్ధంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించారు. యూనియన్ ఆదక్షుడు శ్రీనివాస శర్మ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బ్యాంకు ఉద్యోగులు రక్తదాన శిబిరం నిర్వహించారు, నిర్మల వృద్ధాశ్రమం కు అల్పర, అవసరమైన దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్కిల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్, అధ్యక్షులు కె.శ్రీనివాస్ శర్మ, ఉప ప్రధాన కార్యదర్శి యం.వి.రమేష్, ఉపాధ్యక్షుడు కె.రాజేశ్వర్ రావు సహాయ కార్యదర్శులు టి.శ్రీనివాస్, ఏ.గురునాథ్, నిజామాబాద్ జోన్ 5 రీజియన్‌లో 9 జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు సుశ్రుత పిల్లల హాస్పిటల్‌లో ఉచిత ఓపి సేవలు

నవతెలంగాణ- ఆర్మూర్

పట్టణంలోని మహాలక్ష్మి కాలనీ లో గల సుశ్రుత పిల్లల హాస్పిటల్ యందు గురువారం ఉచిత ఓపి చూస్తారని వైద్యులు గణేష్ రెడ్డి, మౌనిక రెడ్డి బుధవారం తెలిపారు .హాస్పిటల్ ప్రారంభించి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా ఉచిత ఓపి సేవలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. డెల్టా స్కాన్ వెనుక గల తమ హాస్పిటల్కు రావాలని కోరారు.

కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులుగా బద్దం సాగర్ రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్



నియామక పత్రం అందజేస్తున్న అన్వేష్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులుగా కొత్తపల్లి గ్రామానికి చెందిన యువ రైతు, వేంపల్లి ప్రాథమిక సహకార సంఘం సొసైటీ డైరెక్టర్ బద్దం సాగర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షులు ముప్పా గంగారెడ్డి బుధవారం రోజు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బద్దం సాగర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కిసాన్ కేత్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సందర్భంగా ప్రజలకు, రైతులకు పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. మండలంలోని కాంగ్రెస్ నేతలు ఆయన ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నేతలు, కిసాన్ కేత్ నాయకులు ఉన్నారు..

గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మోర్తాడ్

మండలం సుంకెట్ గ్రామ నూతన గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గం బుధవారం ఎన్నికైంది. నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఒడ్డం ప్రశాంత్ కుమార్, శ్రీరాముల శ్రీనివాస్ నియమితులయ్యారు. నూతన గ్రామ కమిటీ సభ్యులను స్థానికులు సన్మానించారు. ఈసందర్భంగా గ్రామఅభివృద్ధి కమిటి సభ్యులు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. గ్రామాన్ని ప్రజల సహకారంతో అన్ని విధాల అభివృద్ధి పదంలో తీసుకెళ్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జాపై చర్యలు తీసుకోవాలి

తహసిల్దార్ రామచందర్‌కు వినతి

నవతెలంగాణ-రెంజల్



వినతిపత్రం అందజేస్తున్న లబ్ధిదారులు

మండలంలోని తాడ్‌బిలోలి పెద్ద చెరువు కింద గతంలో 12 మంది లబ్ధిదారులకు ఎంపిక చేసి భూమిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ భూమిలో లబ్ధిఆరులు చిన్న నాగయ్య, పెద్ద నాగయ్యలు భూమిని కబ్జా చేస్తూ ఉన్న దాని కంటే ఎక్కువ స్వాధీనం చేసుకున్నారని వారు ఆరోపించారు. 12 మందిలో పదిమంది లబ్దిదారులు బుధవారం తాసిల్దార్ రామచందర్‌కు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మొరం అమ్ముకోవడం జరిగిందని వారన్నారు. అంతేకాకుండా చెరువు కట్ట తో పాటు రోడ్డును కూడా ధ్వంసం చేస్తున్నారని వారు ఆరోపించారు. రీ సర్వే చేసి హద్దులు చూపించగలరని వారు కోరారు.

వికలాంగులకు 6వేలు పింఛన్ ఇవ్వాలి :వీహెచ్పిఎస్



ధర్నా చేస్తున్న వికలాంగులు

నవతెలంగాణ-ఎడపల్లి

అర్హులైన వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల రూపాయల పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్‌పీఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు సుజాత సూర్యవంశం మాట్లాడారు. దళితులకు దళిత బంధు ఇస్తున్నారు అదేవిధంగా వికలాంగుల కూడా మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. నిరుపేద వికలాంగులకు గుర్తించి రెండు పడకల గదులను మంజూరు చేయాలన్నార. ఖాళీ స్థలం ఉన్న వారికి తక్షణమే ప్రభుత్వం రుణాలు ఇవ్వాలని ఆమె అన్నారు. వికలాంగుల కుటుంబానికి జీవనోపాధికి 15 లక్షల రూపాయలు తగ్గకుండా స్వయం ఉపాధికి రుణాలను మంజూరు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తహసీల్దార్ ఆకుల శేఖర్‌కు అందజేశారు. కార్యక్రమంలో డాకయ్య, పోశెట్టి, అబ్బయ్య సామెల్, నారాయణ, స్వామిదాస్, నర్సయ్య ఆయా గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు

పంటలు ఎండుతున్న నీళ్లు ఇవ్వరా?

నవతెలంగాణ-మోర్తాడ్



మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

రైతులు మిరుగు సమయంలో పంటలు వేయడం సంప్రదాయంగా వస్తున్న పంటలకు నీటిని అందించాల్సిన అధికారులు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు పాలు చేస్తున్నారని ఆరేంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. పసుపు, మొక్కజొన్న పంటలకు వర్షాలు లేక ప్రాజెక్టు ద్వారా చెరువులలోకి నీటిని మళ్లించి అందించాల్సిన పాలకులు ఆ ప్రయత్నాలు చేయకపోవడం సరికాదని అన్నారు. బుధవారం ప్రజా నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత సీజన్లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండి ప్రస్తుతం 20 టీఎంసీల నీరు మాత్రమే ఉందని మిగతా నీరు ఎక్కడికి తరలించారని ప్రశ్నించారు. సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కు శ్రీరామ్ సాగర్ నీటిని తరలించి స్థానిక రైతులకు నీటి కొరత ఏర్పడే పరిస్థితి కల్పిస్తూ పంటలను ఎండిపోయేలా చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం రెండు, మూడు టీఎంసీల నీటిని రంగనాయక సాగర్‌కు తరలించి సిద్దిపేట అవసరాలకు వాడుకోవాలని పాలకులు చూడడం బాల్కొండ రైతుల పంటలను ఎండగట్టే లా చేస్తుండడం సరికాదని అన్నారు. శ్రీరామ్ సాగర్ పునర్జీవనమంటూ కోట్ల రూపాయల ఖర్చుపెట్టిన పాలకులు ఒక టీఎంసీ నీటిని కూడా ఎత్తిపోయేలేని పరిస్థితి నెలకొందని, స్థానిక ప్రజలకు తాగునీటికి సాగునీటికి కొరత ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. పంటు ఎండిపోతున్న మంత్రి ప్రశాంత్ రెడ్డి ఎందుకు నీటిని రైతు అవసరాలకు వినియోగించకుండా చేస్తున్నారో రైతులకు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రాజెక్టు నీటిని దొంగలించి అదే ప్రాజెక్టు దగ్గర సంబరాలు చేసి రైతులను మోసం చేశారని, రైతుల కన్నీటికి ప్రశాంత్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. తక్షణమే కాకతీయ కాలువద్వారా నీటిని వదిలి సాగునీరు అందేలా మంత్రి జోక్యం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సునీల్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంతి హైస్కూల్లో 25వ వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలోని పెర్కిట్ కాంతి హైస్కూల్లో 25వ వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ.. "కేవలం 30 మంది విద్యార్థులతో 1999లో పాఠశాలను ప్రారంభించామని, తమపై నమ్మకంతో వెన్నంటి నడిచిన తల్లిదండ్రులు, విద్యార్థులు శ్రేయోభిలాషులతోపాటు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కృతజ్ఞతలు. తెలిపారు. విద్యార్థులకు పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, స్టేజ్ పెర్ఫార్మెన్స్ పెంపొందిస్తామని ఈ సంవత్సరం ఘనంగా అన్యువల్ డే వేడుకలు చేస్తామని చెప్పారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు వీక్షకులందర్నీ ఎంతగానో అలరించాయి.కార్యక్రమంలో పెర్కిట్ మాజీ సర్పంచ్-రోటరీ పిడిజి ఎన్‌వి హనుమంత్ రెడ్డి , నరసింహ చారి, రోటరీ పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ రూపాలి మురళి, రోటరీ సభ్యులు చరణ్ రెడ్డి , లాభిశెట్టి శ్రీనివాస్, లింబాద్రి గౌడ్, రాంప్రసాద్, చోటా గంగారెడ్డి, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అందరూ కాంతి హై స్కూల్ యాజమాన్యానికి తమ శుభాకాంక్షలు తెలిపారు..

ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు వచ్చారు

అన్ని పోస్టులు రెగ్యులర్

నవతెలంగాణ-వర్ని

మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ నుంచి ఏఎన్ఎంల వరకు అన్ని పోస్టులు రెగ్యులర్ పోస్టుల ద్వారా వైద్యుల భర్తీ అయ్యారు. వర్ని ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రి లో గతంలో ఎప్పుడు డిప్యూటేషన్‌లో వైద్యులు వచ్చే వారు, పోయే వారు. దీనితో ప్రజలకు వైద్యం అందేది కాదు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వర్ని ఏరియా ఆసుపత్రి లో ఇప్పుడు వైద్యులు అందుబాటులో ఉన్నారు. ప్రజలకు వైద్యం సంపూర్తిగా అందుతుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సావాల్లో వర్ని 30 పడకల ఆసుపత్రి కి స్పీకర్ భూమి పూజకు విచ్చేసినప్పుడు. ఆస్పత్రిలో వైద్యుల, ఏ ఎన్ ఏం ల కొరత ఉందిన ప్రజా ప్రతినిధులు స్పీకర్ దృష్టి కి తీసుకెళ్లారు. అదే సభ ముఖంగా జిల్లా వైద్య అధికారిని పిలిపించి వైద్యుల కొరత ఎందుకు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో అన్ని పోస్టులు రెగ్యులర్ ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య అధికారికి ఆదేశించారు. స్పందించి జిల్లా అధికారి అన్ని పోస్టులను ఖాళీ లేకుండా అటెండర్ వరకు భర్తీ చేశారు. గర్భిణి స్త్రీలకు నార్మల్ డెలివరీలు, ఇతర వైద్య పరీక్షలు చేస్తున్నారు. స్పీకర్ ఆదేశాలతో వర్ని ఆస్పత్రిలో వైద్యులు వచ్చారని స్పీకరు కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



కొత్తగా వచ్చిన వైద్యులు

ఆశ హాస్పిటల్‌లో శస్త్రచికిత్సలు

నవతెలంగాణ -ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ ప్రేమ్ ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఎంతో క్లిష్టతరమైన శాస్త్ర చికిత్సలు చేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారు. మూడు నెలలలో 15కు పైగా వెన్నుముక సర్జరీలు ఎలాంటి సమస్యలు లేకుండా విజయవంతం చేయడం జరిగిందని హాస్పిటల్ వైద్యులు శేఖర్‌రెడ్డి బుధవారం తెలిపారు. బ్రెయిన్, స్కిన్ సర్జన్ రాకేష్ కుమార్ ఇతర వైద్య బృందం పేషెంట్లకు నిర్విరామ సేవలు చేస్తున్నట్టు తెలిపారు.

ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-వేల్పూర్



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

శ్రీ రామ మందిరం, సీఎస్ ఐ చర్చ్, మసీద్, దేవాలయలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మత పెద్దలు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో యం.పి . డి. ఓ కమలాకర్, సర్పంచ్ తీగల రాధ మోహన్, ఎంపీటీసీ మొండి మహేష్ , ఉపసర్పంచ్ పిట్ల సత్యం, ఆత్మ కమిటీ చైర్మెన్ నోముల రవీందర్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బబ్బుర్ ప్రతాప్, కో- ఆప్షన్ మెంబర్ అజీజ్ బాయి పాల్గొన్నారు.

మెడికో విద్యార్థులకు క్రీడలు, వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్



తెలంగాణ దశాబ్ద ఉత్సవంలో మేము సైతం అంటూ నిజామాబాద్ మెడికల్ కళాశాల విద్యార్థులు, వైద్యులు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా తెలంగాణ దశబ్ద ఉత్సవంలో పాల్గొన్నారని నిజామాబాద్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా అన్నారు. మంగళవారం దశాబ్ది విద్యా ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు క్రీడలు, వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. కార్య క్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ రెడ్డి, ఆర్ఎంవోలు డాక్టర్ బాలరాజ్, డాక్టర్ నాగమోహన రావు, డాక్టర్ సుధాకర్ బాబు, ఏడి సుదర్శన్ కుమార్, సూపర్డెంట్ నాగరాజు, డాక్టర్లు గోపాల్ సింగ్, జలగం తిరుపతిరావు, దినేష్ చక్రధర్, మెడికల్ కళాశాల వైద్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రిటైర్డ్ ప్రొఫెసర్ మృతికి నివాళి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఉస్మానియా యూనివర్సిటీ హిందీ విభాగ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ మోహన్ సింగ్ ఇటీవల మృతి చెందడం పట్ల హిందీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం యూనివర్సిటీలో రెండు నిమిషాల మౌనం పాటించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ మోహన్ సింగ్ తెలంగాణ యూనివర్సిటీ కి అనేక హిందీ పుస్తకాలు వితరణ చేసినట్లు తెలంగాణ యూనివర్సిటీ హిందీ విభాగం అధ్యక్షులు డాక్టర్ జమీల్ అహ్మద్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పార్వతి చైర్మన్, బిఓఎస్, డాక్టర్ తాహెర్, డాక్టర్ అశోక్ పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గ పరిధిలో ఎంసెట్, నీట్, జెఈఈ మెయిన్స్, డి-సెట్, యూపీఎస్ఈ పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ సతీమణి అయేషా ఫాతిమా అయేషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలైలో సన్మాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్స్ 9848477575, 9398692995, 7799856246 సంప్రదించి ఈ నెల 26 తేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.

పాఠశాల నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి గ్రామంలో ఉన్న స్కూల్ డెవలప్మెంట్ కమిటీకి గ్రామంలోని గౌడ సంఘం సభ్యులు రూ.25వేలు పాఠశాల నిర్మాణానికి విరళంగా అందించారని సర్పంచ్ చంద్రకళ బాలకిషన్ తెలిపారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త పైపుల రాజిరెడ్డి ఎంపీటీసీ రూపాల గంగారెడ్డి గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఆర్డీఓ రాజేశ్వర్

నవతెలంగాణ-బోధన్/రెంజల్/ఆర్మూర్/నిజామాబాద్‌సిటీ

ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే అది యోగ చేయడం వలనే సాధ్యమవుతుందని బోధన్ ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బోధన్ పట్టణంలోని విజయ సాయి హై స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్, మేనేజర్ చక్రవర్తి, యోగ మాస్టర్ సాయిలు పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని సాటాపూర్ గ్రామంలోగల భవిత దివ్యాంగుల పాఠశాలలో యోగా దినోత్సవం ఉపాధ్యాయులు విశ్వనాథ్ మహాజన్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు.

ఆర్మూర్ :పట్టణంలోని రామ్ మందిర్ పాఠశాలలో హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్క్ యందు, బిజెపి ఆధ్వర్యంలో,, విజయ్ హై స్కూల్‌తో పాటు మండలంలోని గోవింద్ పెట్, మిర్దపల్లి పాఠశాలలో బుధవారం ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.



నిజామాబాద్‌సిటీ :ఫ్యూచర్ లైన్ కిడ్స్ స్కూల్లో

నిజామాబాద్ సిటీ :ఫ్యూచర్ లైన్ కిడ్స్ స్కూల్‌లో ఫ్యూచర్ లైన్ కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రియాంక ఆధ్వర్యంలో యోగా ఆసనాల ప్రదర్శన నిర్వహించారు.

కంఠేశ్వర్ :యోగ ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని హెూమియోపతి వైద్యులు డాక్టర్ కే.లక్ష్మణరావు అన్నారు. నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రభుత్వ హెూమియో విభాగం వారు, యోగాడేను నిర్వహించారు.



బోధన్‌లో..

అగ్ని ప్రమాదబాధితుడికి రెడ్‌క్రాస్ చేయూత

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ఎస్సీ వాడలో నివాసముంటున్న పంచాయతీ కార్మికుడు పడమటి నగేష్ పూరిల్లు ఇటీవల అగ్నికి దగ్ధం కావడంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేయూతనందించారు. ఈ సందర్భంగా మండల రెడ్ క్రాస్ సొసైటీ వారు బాధితుడి కుటుంబానికి నగదుతో పాటు రూ.2 వేల విలువ గల తాటిపత్రి, మూడు వేల విలువగల వంట స్టీల్ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ అధ్యక్షులు మరగల వేణుగోపాల్, మండల అధ్యక్షుడు బుడాల నవీన్, ఉపాధ్యక్షుడు బొడ్డ రాజు , గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి , ఖానాపురం నర్సా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలందరికీ బీసీబంధు వర్తింపజేయాలి

నవతెలంగాణ-పిట్లం

బీసీ కులాలందరికి బీసీ బంధు వర్తింపచేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దామరంచ భానుచందర్ గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో 136 బీసీ ఉప కులాలున్నప్పటికీ కేవలం 15 చేతివృత్తుల కులాల వారికి బీసీ బంధు అమలు పరచడం సరికాదన్నారు. దళితులకు అందజేస్తున్న దళిత బంధులాగా బిసి కులాల వారికి ప్రతి ఇంటికి బీసీ బంధు పథకమును వర్తింప చేయాలన్నారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికలలో బీసీ కులాల వారిమీ ఏకమై బీసీ రాజ్యాధికారం కోసం ఓటు మనదే సీటు మనదే నినాదముతో ఎన్నికలకు ముందుకెళ్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ, చిన్నకొడప్‌గల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యమ పండరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆసియాకు మంజూరైన రూ.34 వేల చెక్కును బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆకిటి రాజిరెడ్డి, జడ్పిటిసి బత్తుల రమాదేవి నారాయణ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగి ఇందిరా రాజయ్య, ఎంపీటీసీ వెంకటొరెడ్డి గ్రామ ఉపసర్పంచ్ హైమద్ రైతుబంధు అధ్యక్షులు వెంకట్రావు టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నారాయణ, గ్రామ సెక్రెటరీ శ్రీహరి, బీసీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు బసవయ్య పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

లింగంపేట మండలం అయ్యపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ముదిరాజుల మత్స్య కార్మిక సంఘ నాయకులకు బుధవారం ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ 11 వేల రూపాయల విరాళం అందించారు. ఆలయానికి ఇంకేమైనా ఖర్చులు ఉంటే తన వంతు కృషి చేస్తానని సంఘ నాయకులకు తెలిపారు.

రైతులందరూ ఈకేవైసీ చేయించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి శ్రీకాంత్

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలంలోని చిట్యాల గ్రామంలో బుధవారం రోజున మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామాలలో పీఎం కిసాన్ లబ్దిదారులకు ఈ కేవైసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క రైతు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. అదే విధంగా రైతు బంధు పథకం కోసం కొత్తగా పాస్ బుక్ వచ్చిన రైతుల అప్లికేషన్స్ తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, విస్తీర్ణ అధికారి లికిత్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు రంజిత్ రెడ్డి, రైతులు పులి నారాయణ, శ్రీనివాస్, శేఖర్,ముగా రాజు,సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలం ఎర్రపహడ్ గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్ కామారెడ్డి న్యూరో ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. డాక్టర్‌తో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

డ్రయినేజీ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం డ్రైనేజీ పనులను ఎంపిపి గైని అనుసూయ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన మెటీరియల్‌తో నిర్మించాలని సూచించారు. రూ.5 లక్షల నిధులతో పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కమిలి నర్సింలు, బిఆర్‌యస్ మండల అధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్ రెడ్డి, సర్పంచ్ గుండెల్లి సాయిలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, చందర్ రావు , మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన కానిస్టేబుల్

నవతెలంగాణ-తాడ్వాయి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో పద్మ మహిళకు గర్భసంచి ఆపరేషన్ నిమిత్తమై ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో జిల్లా కేంద్రంలో సిసిఎస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి 6 వ సారి ఏ పాజిటివ్ రక్తాన్ని సకాలంలో అందించారని ఐవిఎఫ్‌సేవా తెలంగాణ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. రక్తదానం చేసిన రక్తదాతకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తరపున అభినందనలు తెలియజేశారు.

జయశంకర్‌కు వర్ధంతి నివాళి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

తెలంగాణ జాతిపిత ఆచార్య కొత్త పల్లి జయ శంకర్ వర్ధంతి పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ సాయిబాబ ఆధ్వర్యంలో బుధవారం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రావటానికి ఆచార్య జయశంకర్ పాత్ర ఎంతో కీలకమైనదని, యువకులు జయశంకర్ సార్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శశి, శంకర్, నాగరాజు, శ్రీనివాస్ అంజిలప్ప ,లక్ష్మీనరసయ్య ,భాగ్యలక్ష్మి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

- సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా బుధవారం మద్నూర్ మండలం సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణంలో ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ఉదయం 11 గంటలకు గణపతి హెూమంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిని బంగారు బాటలు వేస్తూ ముందుకు తీసుకువెళ్తూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి రంగంలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని తెలిపారు.

ఈ ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకల్లో జుక్కల్



మద్నూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే..



నసురుల్లాబాద్‌లో ప్రత్యేక ప్రార్థనలు

నియోజకవర్గం లోని ఏడు మండలాల పరిధిలో ఆలయాలకు ధూపా దీప నైవేద్య పూజారులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు విజయవంతంగా చేయడానికి కృషి చేసిన సర్పంచ్ షేక్ గఫర్‌ను ఎంపీ, ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

ఆలయాల్లో పూజలు

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయం, శివరాంమందిరాలయాలలో బుధవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు పాలకుర్తి శేఖర్, అబ్రబోయిన రాజేందర్ ల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఐరెని నరసయ్య, ఎంపీపీ కానుగంటి శారద నాగరాజు సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, కుంచాల శేఖర్,నర్సారెడ్డి, నాగరాజు రెడ్డి, శంకర్ రెడ్డి, పున్న లక్ష్మణ్, సాయి రెడ్డి, బత్తిని సిద్ద రాములు, చిట్యాల రాజిరెడ్డి, రాజిరెడ్డి, బొమ్మెర శ్రీనివాస్ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు

నసురుల్లాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని, వచ్చే ఎన్నికల్లో, కేసీఆర్, స్పీకర్ పోచారం అధిక మెజారిటీతో గెలవాలని కోరుతూ బుధవారం నసురుల్లాబాద్ మండలంలోని బొమ్మన్ దేవ్ పల్లి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ తమాస్ మాట్లాడుతూ గడచిన 9 ఏండ్లల్లో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కేసీఆర్ ప్రభుత్వం ముందుకు సాగాలని, బాన్సువాడ నియోజకవర్గం ఎనలేని అభివృద్ధి చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉంటూ అత్యధికంగా మెజార్టీతో గెలవాలని ప్రార్థించినట్లు తెలిపారు.

దేశానికే తెలంగాణ ఆదర్శం

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-రామారెడ్డి

దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఇస్సన్నపల్లి-రామారెడ్డి లో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం ముందు వరుసలో ఉందని, గత ప్రభుత్వాలు ధూప దీప నైవేద్యం కింద రూ 2000 అందజేస్తే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ 6000 చేసిందని, త్వరలో రూ 10,000 అందజేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో కొత్తగా ధూప దీప నైవేద్యం కింద 15 మంది పూజారులకు ఆర్డర్ కాపీని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, స్థానిక సర్పంచులు దండబోయిన సంజీవ్, కందూరి బాలమణి బలమని లింబాద్రి, వైస్ ఎంపీపీ రవీందర్రావు, ఎంపీటీసీలు రజిత రాజేందర్ గౌడ్, ఆలయ చైర్మన్ మాలతి సంతోష్ గుప్తా, ఈవో ప్రభు రామచంద్రం, సురేందర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



పూజారులకు ఆర్డర్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే

పుల్కల్ విద్యా కమిటీ చైర్మన్‌కు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-బిచ్కుంద

దశాబ్ద ఉత్సవాలలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ విద్య దినోత్సవ కార్యక్రమంలో పుల్కల్ ప్రాథమిక పాఠశాల ఉత్తమ విద్యా కమిటీ చైర్మన్‌గా కొట్టం సాయిలు అవార్డు లభించింది. జిల్లా పరిషత్ చైర్మన్ థఫేదార్ శోభరాజు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, అవార్డు ఆయన అందుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చూడడం, పాఠశాలలో అమలౌతున్న కార్యక్రమాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, మధ్యాహ్నం భోజనం నాణ్యత తెలుసుకోవడం, విద్యార్థులకు నిర్వహించే ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితరు ఏర్పాటు సమకూర్చాడం పాఠశాల అభివృద్ధికి కృషి చేసినందుకు అవార్డు లభించినటు తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు రావడం గర్వకారణంగా ఉన్నదని అన్నారు. రాబోవు రోజులలో పాఠశాలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయనను ఎంపీపీ అశోక్ పటేల్, వైస్ ఎంపీపీ రాజు పటేల్, గ్రామసర్పంచ్ విజయలక్ష్మిభూమిశెట్టి, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న సాయిలు

బీఆర్ఎస్ పార్టీలో బీజేపీ నాయకుల చేరిక

నవతెలంగాణ-తాడ్వాయి

ఎర్ర పహడ్ గ్రామంలోని పలువురు బిజెపి నాయకులు.. బీఆర్ఎస్ పార్టీలో చేశారు. వీరికి బుధవారం ఎమ్మెల్యే సురేందర్ కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి సీనియర్ నాయకులు చిలుకూరి రాజిరెడ్డి, బద్దం బాల్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ అభివృద్ధి కోసం పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. ఎమ్మెల్యే సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి కార్యకర్త ముందుండి నడిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మద్ది మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ కపిల్ రెడ్డి, ఎర్రపాడు సర్పంచ్ నర్సారెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవి రెడ్డి జలంధర్ రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షులు భూంపల్లి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

యోగాతో ఏకాగ్రత సాధ్యం

నవతెలంగాణ-పిట్లం

యోగాతో ఏకాగ్రత సాధ్యమవుతుందని పలువురు వ్యాఖ్యానించారు. బుధవారం మండలంలోని బ్లూ బెల్స్ , సరస్వతి శిశు మందిర్ పాఠశాలలలో 9 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లూ బెల్స్ పాఠశాల కరస్పాండెంట్ సంజీవరెడ్డి మాట్లాడుతూ 2014 సంవత్సరము నుండి ఐక్యరాజ్యసమితిలో యోగా దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. యోగ పుట్టినిల్లు భారత్ యాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , ఆచార్యులు , విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా యోగా దినోత్సవం

రామారెడ్డి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో, పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం బుధవారం నిర్వహించారు. యోగ ఆసనాలు వేసి యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... యోగా ద్వారా ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు ఉదయం యోగ ఆసనాలు వేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

ఘనంగా యోగా దినోత్సవం

నసురుల్లాబాద్: నసురుల్లాబాద్ మండలంలోని అంకుల్ తండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కొన్ని యోగాసనాలలో ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువజన సంఘం కన్వీనర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ యోగా , మనిషి ఆరోగ్యానికి ఎంతైనా అవసరమని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బల్ రాజ్, సునీల్ రాథోడ్ లక్ష్మయ్య, శ్రీచంద్, రమేష్, మహేష్, గోదావరి, అన్నాపూర్ణ, ఖాతిజ, శంరావ్, రవి తదితరులు పాల్గొన్నారు.



పిట్లంలో



ఎల్లారెడ్డిలో

యోగ ఆరోగ్యానికి ఎంతో మేలు

ఎల్లారెడ్డి: యోగాతో ఆరోగ్యానికి ఎంతో మేలు అని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాల గౌడ్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ మనం నిత్యా జీవన విధంగా అలవర్చుకోవాలని, యోగా వల్ల ఆరోగ్యానికి మనస్సుకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిత్యం యోగ నేర్పిస్తున్న నాగ రాజ్ గౌడ్ కి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి తహశీల్దార్ సుధాకర్, నామ శ్రీకాంత్, పండరీ, మర్రి బాలకిషన్, ఎస్ ఎన్ రెడ్డి, మంగలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం

సదాశివనగర్: సదాశివ నగర్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో మర్కల్ మహిళ డిగ్రీ కళాశాల, దర్మారావు పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాసనాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భానుమతి మాట్లాడుతూ యోగా ద్వారా ఆనందంతోపాటు ఆరోగ్యంగా జీవించవచ్చని ప్రతి విద్యార్థి జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు.

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-భిక్కనూర్



వివాహిత అదృష్టమైన ఘటన మండలంలోని బస్వాపూర్ గ్రామంలో బుధవారం వెలుగుజూసింది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం బస్వాపూర్ గ్రామానికి చెందిన ప్రేమ (23) గ్యాస్ బుక్ పని నిమిత్తం సోమవారం తన అత్తగారి ఇంటి వద్ద నుండి బస్వాపూర్ గ్రామానికి వచ్చి తిరిగి కామారెడ్డి వెళ్ళింది. రాత్రి వరకు అత్తగారి ఇంటికి వెళ్లకపోవడంతో కుటుంబీకులు బంధువుల వద్ద ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపారు.

దశాబ్ది ఉత్సవాలు కాదు.. దగా ఉత్సవాలు

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నవి దశాబ్ది ఉత్సవాలు కావని, దగా ఉత్సవాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ ఇంచార్జ్ వడ్డెపల్లి సుబాష్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ అధికారంలో ఉన్నప్పుడు 132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను సద్మాజివాడి (భూంపల్లి)లో నిర్మించారని అన్నారు. అనంతరం షబ్బీర్ అలి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, సంతోష్ పాటిల్, కోతి లింగా రెడ్డి సర్పంచ్ బాల్ రెడ్డి చందర్ నాయక్ , అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న జడ్పీటీసీ

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని గండిపేట్ తండాలో బుధవారం నిర్వహించిన జగదాంబ దేవి సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి కార్యక్రమానికి గాంధారి జడ్పిటిసి సభ్యులు శంకర్ నాయక్ హాజరై ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి 25 వేల రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గంగాధర్ రవీందర్ మాజీ సర్పంచ్ రంజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యల పరిష్కారం ఎపుడు?

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దశాబ్ది ఉత్సవాలు సరే... రైతాంగ సమస్యల పరిష్కారం ఎప్పుడు అని, దశాబ్ది ఉత్సవాల మీద ఉన్న శ్రద్ధ రైతాంగ సమస్యలపట్ల లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు.

అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అధ్యక్షతన యన్ఆర్ భవన్‌లో బుధవారం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతూ.. లక్ష రూపాయల రైతు రుణ మాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి సబ్సిడీ పథకాలు, సబ్సిడీ సాంకేతిక యంత్రాలు, కేసిఆర్ ప్రభుత్వం పక్కకు పెట్టిందని అన్నారు. ధరణి పేరుతో అనేక సమస్యల్ని సృష్టించారని, ప్రభుత్వ, పేదల భూములను మాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మిగులు భూములను వెలికి తీసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.. వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ జిల్లాలో నిజాం చక్కెర ఫ్యాక్టరీ, నిజామాబాద్ సహకార చక్కర ఫ్యాక్టరీని వెంటనే ప్రారంభించి చెరుకు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రకాల పంటలకు ప్రభుత్వమే ఎంఎస్పీ మద్దతు ధర ప్రకటించాలని అన్నారు. సదస్సులో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు నర్సయ్య, రాష్ట్ర కమిటీ నాయకులు నర్సయ్య, ఉపాధ్యక్షులు నడిపి భూమన్న ప్రసంగించారు. సదస్సులో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు దేవస్వామి, పి.మార్క్స్, గోపాల్, పరువన్న, నిమ్మల భూమేష్, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసి వేణు గోపాల్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

న్యూఢిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ కేసి వేణుగోపాల్‌ని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు, రత్నాకర్, రామర్తి గోపి, బొబ్బిలి రామకృష్ణ, విపుల్ గౌడ్ కలిశారు. నిజాంబాద్ జిల్లాలో పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన జిల్లా నాయకులకు సూచించారు.

నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
4
గురువారం 22 జూన్ 2023

5వ జోన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త అర్సపల్లిలో నగర పాలక సంస్థ 5వ జోన్ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. సులభతరమైన పాలన కోసం జోన్ కార్యాలయాలు, అధికారులు, కార్పొరేటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్ ,డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజీత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు, కార్పొరేటర్లు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

రూ. 2.50 లక్షల ఎల్‌ఓసి అందజేత



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అమీర్ నగర్ గ్రామానికి చెందిన హరికుప్పల చిన్నయ్య గుండె సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నడు. విషయం స్థానిక ప్రజా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో గుండె ఆపరేషన్‌కు రూ.2.50 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించారు. బుధవారం ఎల్‌ఓసి కాపీని చిన్నయ్య తమ్ముడు హరికుప్పల సంతోష్ కు మంత్రి అందజేశారు.

ప్రతినిత్యం యోగా చేయాలి

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**
- **అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**

నవతెలంగాణ-విలేకరులు

యోగా వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతీ మనిషి జీవితంలో యోగా ఒక భాగం అని, యోగాను అనునిత్యం ప్రతి ఒక్కరు చేయాలని తెలిపారు.

కంఠేశ్వర్:సంపూర్ణ ఆరోగ్యానికి శ్రీరామ రక్ష మెడిటేషన్, యోగ అని జిల్లా జడ్జి సునీత కుంచల అన్నారు. రోగాల బారిన పడకుండా యోగాఎంతగానో దోహదపడుతుందన్నారు. బుధవారం నగరంలో జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవ సంస్థ, హార్టైఫుల్ సంస్థ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి సునీత కుంచాల, న్యాయ సేవాసంస్థ కార్యదర్శి పద్మావతి, డాక్టర్ జలిగం తిరుపతి రావు హాజరైయ్యారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించిన యోగా డేలో ప్రిన్సిపల్ ఇందిర, జిజిహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమా రాజ్ విద్యార్థులు పాల్గొన్నారు

కంఠేశ్వర్: ఆర్మూర్ రోడ్‌లోగల శ్రీరామ గార్డెన్‌లో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, విశిష్ట అతిథిగా నగర మేయర్ దండు నీతూ కిరణ్ పాల్గొన్నారు. యోగా సాధకులు పలు యోగ విన్యాసాలు ప్రదర్శించారు. యోగ అవగాహన కోసం నెహ్రూ యువ కేంద్ర నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని నగర మేయర్ తెలిపారు.యోగ నేర్పిస్తూ దానిపై ప్రచారం చేస్తున్న యోగసాధకులను సన్మానించారు.

కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఎండల లక్ష్మీనారాయణ నేషనల్ టైక్వాండో ప్లేయర్ బసవ లక్ష్మీ నరసయ్య కిసాన్ క్లాత్ ఎంపోరియం ధన్పాల్ సూర్యనారాయణ, సీనియర్ యోగ గురువులు యోగ రామచంద్ర, సిద్ధిరాములు, దయానంద యోగ కేంద్రం డిస్ట్రిక్ట్ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఎన్సిసి ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఇన్నర్ వీల్ క్లబ్, ఆరోగ్య రక్ష , నెహ్రూ యువ కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.



ఆర్మూర్ : బార్‌అసోషియేషన్ ఆధ్వర్యంలో..



కంఠేశ్వర్: మాట్లాడుతున్న జడ్జీ సునీత

యోగాడేని పురస్కరించుకొని మహిళలు అందరం కలిసి సుభాష్ నగర్ లో యోగ ఆసనాలు వేసినట్లు 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ విశాల్ రెడ్డి అన్నారు.

నిజామాబాద్‌సిటీ: నిజామాబాద్ నగరంలోని పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో శ్రీరామ గార్డెన్‌లో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగా డేలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి యోగ గురువులు ప్రభాకర్, భూమా గౌడ్, ఆంజనేయులు, రంజిత్, సుధాకర్, ప్రవీణ్‌ను సన్మానించారు.

కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతాన్కర్ లక్ష్మీనారాయణ ,అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం , జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, రోషన్ లాల్ బోర, మాస్టర్ శంకర్, ఇల్లెందుల ప్రభాకర్, బూర్గుల వినోద్, బట్టి గారి ఆనంద్, ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకటరమణ, ప్రముఖులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్‌లో కమాండెంట్ యస్.వి సత్య శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అర్ట్ అఫ్ లివింగ్ యోగా ట్రైనర్స్ రాజరాణి అగర్వాల్ బృందం పాల్గొని ఆధికారులు, సిబ్బందికి యోగాపై శిక్షణ ఇచ్చారు.

కార్యక్రమం లో అసిస్టెంట్ కమాండెంట్ కె. బాస్కర్ రావు, అర్‌ఐలు పి. వేంకటేశ్వర్లు, అర్. సర్దార్ నాయక్, బి. అనిల్ కుమార్, యల్. మహేష్, యం. నరేష్, కె. శ్యామావు, ఆర్.యస్.ఐలు, సిబ్బంది, యోగా శిక్షులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌సిటీ: యోగా వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందనీ, ప్రతీ మనిషి జీవితంలో యోగా ఒక భాగం అని విజయ్ హైస్కూల్ కార్యదర్శి డాక్టర్ అమృతలత అన్నారు. 'ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ - ఇంటర్నేషనల్ యోగా దినోత్సవాన్ని' విజయ్ హైస్కూల్‌లో విజయ్ హైస్కూల్ నిర్వహించారు.

కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యకర్త క్రాంతి కుమార్, సాదుల రమేశ్, విద్యార్థులు, ఉపాధ్యాయు లతో వరుసగా ఆసనాలు, ప్రాణాయామం ధ్యానంలో పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండల కేంద్రము లోని క్రిష్ణవేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి యోగ ఆసనాలు వేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిలుక గంగా ప్రసాద్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి నిర్ణయంతో 2015 జూన్ 21 నుండి ప్రపంచవ్యాప్తంగా యోగ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. యోగా దినోత్సవం మొదటి రోజున 40వేల మంది ఒకేసారి యోగా చేయడంతో గిన్నిస్ బుక్ రికార్డులకు యోగా దినోత్సవం చేరిందని గుర్తు చేశారు. మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన యోగాడేలో యోగ నిర్వాహకులు ప్రభుత్వ ఉపాధ్యాయులు తాడూరి గంగాధర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ యోగ ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. మండలంలోని రెంజర్ల, వేంపల్లి, వెంచిర్యాల గ్రామాల్లో సైతం మహిళలు, రిటైర్డ్ ఉద్యోగులు, యువతి, యువకులు, యువజన సంఘం నాయకులు యోగ డేలో పాల్గొన్నారు..

ఆర్మూర్: చేపూర్ క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన యోగా దినోత్సవంలో ముఖ్యఅతిథిగా కొండాని అంజయ్య పిరమిడ్ సేవాదళ్ నిజామాబాద్ కన్వీనర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం యోగా చేయాలని తెలిపారు. ఆర్మూర్ పట్టణం యోగ భూమి అని, ఇక్కడ నవనాధ సిద్దులు నాసిక్ నుండి వచ్చి యోగ తపస్సు మెడిటేషన్ ద్వారా సిద్ధి పొందారని తెలిపారు. క్షత్రియ విద్యా సంస్థల సెక్రెటరీ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ యోగా అంతర్యాతీయ ఖ్యాతిని యోగా దినోత్సవం ద్వారా పొందిందని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ ఆర్కే పాండే మాట్లాడుతూ.. తానే దగ్గరుండి రోజు విద్యార్థులకు యోగ మెడిటేషన్ చేయిస్తానని అన్నారు. కార్యక్రమాన్ని క్షత్రియ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఇంచార్జ్ పి శివరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

వేల్పూర్: వేల్పూర్‌లో ఉపాధి హామీ కూలీలు యోగ సాధన చేశారు. కార్యక్రమం లో సర్పంచ్ తీగల రాధ మోహన్, ఉప సర్పంచ్ పిట్ల సత్యం, యంపిటిసి మొండి మహేష్, పంచాయితీ సెక్రటరీ వినోద్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు

ఆర్మూర్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సరసం చిన్నారెడ్డి ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాల నుండి యోగాను నేర్పుతున్న మాస్టర్ పెర్కిట్ రాజేందర్‌ను సన్మానించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జ్ నసీమా సుల్తానా, జూనియర్ సివిల్ జడ్జ్ వేముల దీప్తి హాజరయ్యారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రుయ్యాడి రాజేశ్వర్, చిలుక కిష్టయ్య, రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

కమ్మర్‌పల్లి : ప్రతీ ఒక్కరు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలిగి ఉండాలంటే యోగ సాధన అత్యుత్తమమని ప్రముఖ యోగ గురువు ప్రియాంక అన్నారు. మండలంలోని హాస కొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాణాయామాలు, యోగాసనాలు వేసి చూపించడమే కాకుండా విద్యార్థులతో చేయించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్, కట్ట సంజీవ్, మీసేవ నిర్వాహకుడు నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్ : క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో..



డిచ్‌పల్లి:7వ బెటాలియన్‌లో..



కమ్మర్‌పల్లి : కృష్ణవేణి పాఠశాలలో

ఉపా చట్టాన్ని రద్దు చేయాలి : సీపీఐ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఉపా చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని సంబంధ వర్గాలు చేసిన ఉద్యమంలో ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘాలు ఉన్న విషయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మర్చిపోయి, ఉపా, దేశద్రోహ చట్టాలు తేవడం కేసీఆర్‌కే చెల్లిందని అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్ లో గత సంవత్సరం ఆగస్టు 19 న పౌరహక్కుల, ప్రజా సంఘాలకు చెందిన నాయకులైన 152 మందిపై నమోదు చేసిన ఉపా కేసుని, ఇప్పటి వరకు ఉపా కింద నమోదు చేసిన అన్ని కేసులను వెంటనే ఎత్తివేసి, క్రూరమైన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తున్న, పీడిత ప్రజల పక్షాన, వారి హక్కుల కోసం పోరాడుతున్న మేధావులు, ప్రజా సంఘాల నాయకుల గొంతు నొక్కడానికే తెలంగాణా ప్రభుత్వం, పోలీసు అధికారులు ఈలాంటి సిగ్గుమాలిన కేసులు నమోదు చేశారని అన్నారు. ఇటీవల ఆరుగురిపై కేసు ఎత్తి వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, నిజామాబాద్ జిల్లాకు చెందిన అడ్వకేట్ ఆల్గోట్ రవీందర్ 148 మందిపై ఉపా చట్ట కేసు ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు వై.ఓమయ్య, పి.హనుమాన్లు, నవీన్ పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గణేష్‌గుప్త బీఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు ఈగ గంగారెడ్డి తల్లి ఈగ గంగవ్వ మృతిచెందడంతో బోర్గంలోని వారి నివాసంలో పరామర్శించారు. నిజామాబాద్‌జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్‌కి చెందిన దర్శన్‌సింగ్ తల్లి హర్భజన్ కౌర్ పరమపదించడంతో వారి నివాసంలో పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, దండు శేఖర్, సత్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఒలింపిక్ రన్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఒలంపిక్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన ఒలంపిక్ రన్‌ను రాజా రాజేంద్ర చౌరస్తా లో అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల, రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. ఒలింపిక్ గేమ్స్‌పై అవగాహన పెంచడంతో పాటు ఒలంపిక్ రన్‌తో ప్రజలు మానసికంగా ఆరోగ్యంగా ధృడంగా ఉంటారని తెలిపారు. యువత ఒలింపిక్ రన్‌లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నూడ చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి, బొబ్బిలి నరసయ్య, బి ఆర్ ఎస్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్,సత్య ప్రకాష్, సిర్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్‌కు ఘన నివాళ్లు



నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే, మేయర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా కంఠేశ్వర్‌లో విగ్రహానికి పూలమాలవేసి నివాళులు బుధవారం అర్పించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డిసిఐసి చైర్మన్ రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు సత్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఇన్సాఫ్ రాష్ట్ర మహాసభ జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇన్సాఫ్ రాష్ట్ర మహా సభ జయ ప్రదం చేయాలనిని ఇన్సాఫ్ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అధ్యక్షులు ఆలీ ఇమ్రాన్ అన్నారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఈనెల 24,25 న జహీరాబాద్‌లో జరిగే ఇన్సాఫ్ రాష్ట్ర మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24,25న జహీరాబాద్‌లో రాష్ట్ర 3 వ మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈసభలలో వక్ఫ్ బోర్డు భూములను అన్యాక్రాంతం కాకుండా పేదలకు పంచాలని, మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చే పథకాలను అర్హులకు అందించాలని, మైనార్టీలు ఎదుర్కొన్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ ఫేరోజ్ ఆలీ, నాయకులు లాయక్, వాజిద్, జాఫర్ పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

ఫిట్నెస్ లేకుండా, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా స్కూల్ బస్సులను నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు సాయి కిషోర్ ఆధ్వర్యంలో బుధవారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకట స్వామికి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కూల్ బస్సు ప్రతి సంవత్సరం ఫిట్నెస్ చేయించుకోవాలని, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్లతోని బస్సు నడిపించాలని 25 కిలోమీటర్లు దాటి వెళ్లకూడదని నియమాలు ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మనోజ్, మురళి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు..

మోకాళ్లపై కూర్చొని కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

నవతెలంగా-డిచ్‌పల్లి

తమను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు కళాశాల ఎదుట బుధవారం మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాక్ కో కన్వీనర్ డాక్టర్ వి దత్త హరి మాట్లాడుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తూ అన్ని అర్హతలు ఉన్నా తమను రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. 20 రోజులుగా ఆందోళన చేస్తున్న ముఖ్యమంత్రి స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాక్ కో- కన్వీనర్ గంగ కిషన్, కిరణ్ రాథోడ్, సిహెచ్ శ్రీనివాస్, నాగేశ్వరరావు, డాక్టర్ దేవరాజ్ శ్రీనివాస్, జలంధర్, గోపి, రాజ్ శరత్, నాగేంద్రబాబు, సురేష్ ,నాగేశ్వరరావు, జ్యోష్ణ, అపర్ణ, సౌమ్య పాల్గొన్నారు. పార్ట్ టైం లెక్చరర్స్ పాల్గొని మద్దతు ప్రకటించారు. గురువారం నుండి కాంట్రాక్ట్ లెక్చరర్లు తమతో కలిసి పని చేస్తామని అందరి లక్ష్యం రెగ్యులరైజ్‌ని పేర్కొన్నారు.

టీయూ అకడమిక్ వాతావరణాన్ని పెంపొందించే వీసిని నియమించాలి

- **పీడీఎస్‌యూ**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో అకడమిక్ వాతావరణాన్ని పెంపొందించే వీసిని నియమించాలని పీడీఎస్‌యూ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీలోని పరిపాలన భవనం వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరిద్వారా పంపించాలని కోరుతూ పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీలో త రెండు నెలలుగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, లంచం తీసుకుంటూ పట్టుపడ్డ వీసీ జైలు పాలయ్యాడని, తెలంగాణ యూనివర్సిటీ లో అకడమిక్ వాతావరణాన్ని నెలకొల్ప గల అన్ని అర్హతలు ఉన్న వారిని యూనివర్సిటీ వీసీ గా నియమించాలని, బోధనను మెరుగుపరచాలని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో పీజీ సీట్లను మొత్తం భర్తీ చేయాలని, నూతనంగా గర్ల్స్ హాస్టల్ ను నిర్మించాలని, డిగ్రీ కాలేజీల ఆఫీలేషన్ ఫీజులను వసూలు చేసి యూనివర్సిటీ అభివృద్ధికి వాడాలని, పీజీ, పిహెచ్డి విద్యార్థులకు ఫెలోషిప్స్ ఇవ్వాలని, వీసీ అవినీతి కి సహకరించినటువంటి వారిని శాశ్వతంగా ఉద్యోగాల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, జయంతి , జిల్లా ఉపాధ్యక్షుడు ప్రిన్స్ , పి.డి.ఎస్.యూ నాయకులు లక్ష్మీనారాయణ, గంగాధర్,అక్షయ్, యశ్వంత్, శివసాయి,ఆకాష్, అశ్విత్ ,సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

- **ఏఐపీకేఎస్**

నవతెలంగాణ-సిరికొండ

ఖరీఫ్ సీజన్‌లో కౌలు రైతులతో సహా రైతాంగానికి అవసరమైన వడ్డీ లేకుండా రుణాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పరికరాలు ఉచితంగా సకాలంలో అందించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఐ పి కె ఎస్ జిల్లా కార్యదర్శి బి బాబన్న మాట్లాడుతూ....కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణ సౌకర్యం, సబ్సిడీలు కల్పించాలని, రుణమాఫీని ఒకేసారి చేయాలని, వడ్డీ లేని కొత్త రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పంటలన్నింటికీ కనీసం మద్దతుధరలు, స్వామినాథన్ సిఫారసు ప్రకారం నిర్ణయించి, ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమగ్ర పంటల భీమా పంటలన్నింటికీ వర్తింప చేయాలని, నష్టం ఎంత జరిగినా రైతుకు చెల్లించాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తన వ్యాపారుల పై కఠినంగా చర్యలు తీసుకోవాలని, పోడు సాగుదారులందరికి హక్కులు కల్పించి రైతుబంధు ఇవ్వాలని, రబీ సీజన్లో నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్లలో సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. సిరికొండ మండల కేంద్రంలో గల సర్వేనెంబర్ 532 లో రెవెన్యూ పట్టా భూములను పరిష్కరించకపోవడం సిగ్గుచేటన్నారు. గడ్కోల్ సర్వేనెంబర్ 100లో ఫారెస్ట్ అధికారులు అక్రమ కందకాలు కొడుతుంటే రెవెన్యూ శాఖ చోద్యం చూడడం విచారకరమన్నారు. కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్, డివిజన్ నాయకులు ఏం సాయ రెడ్డి, ఈ రమేష్, ఏఐపీకేఎస్ మండల నాయకులు మల్కి లింబాద్రి, నాయకులు అనీస్, బి కిషోర్ , బి సురేష్, నాగన్న, గంగాధర్,ఐనాల రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మాక్లూర్



ఆర్థికసాయం అందజేస్తున్న డైరెక్టర్ సుచరిత

మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, పారిశ్రామిక వేత్త పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాక్లూర్ మండలం ధర్మోరా గ్రామానికి చెందిన సాయన్నోల్ల శ్రీనివాస్ రోడ్డుప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి 10వేల ఆర్థిక సాయం అందించారు. బొంకన్పల్లి గ్రామానికి చెందిన నిజాంపూర్ సాయిలు ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం చేశారు. గుంజిలి గ్రామానికి చెందిన దూడ సుజాత ఆర్థిక పరిస్థితి బాగాలేనందున వారి కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సురేష్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలి

- **సిపిఐ ఎంఎల్**

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజాపంథా మార్గ నిర్దేశకుడు డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ నాయకులు కోరారు. ఈనెల 26న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే వర్ధంతి సభ పోస్టర్లు బుధవారం పట్టణ కేంద్రంలో కుమార్ నారాయణ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి బి దేవారం మాట్లాడుతూ డీవీ కృష్ణ తన జీవితమంతా విప్లవోద్యమం కోసం కృషి చేశారని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ నిర్మాణం ప్రజాసంఘాల నిర్మాణంలో పాలుపంచుకున్నాడని తెలిపారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి బి కిషన్, సబ్ డివిజన్ నాయకులు ఈ రమేష్, దుర్గా ప్రసాద్, పద్మ, లక్ష్మి, సునీత, పిడిఎస్యు ఏరియా ప్రధాన కార్యదర్శి డి.నిఖిల్, మహేష్, పి వై ఎల్ మండల కార్యదర్శి శ్రీనివాస్, ఐ ఎఫ్ టి య నాయకులు నజీర్ బొట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలి

- **ఏఐఎస్‌ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో గత రెండు నెలలుగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో, యూనివర్సిటీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ఎఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీని బుధవారం సందర్శించారు. వివిధ డిపార్ట్మెంట్ల విద్యార్థులను కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరిని కలిసి యూనివర్సిటీ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురాం, జిల్లా అధ్యక్షులు అంజలి మాట్లాడుతూ. వీలైనంత త్వరగా తెలంగాణ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌ను నియమించాలని, గత పాలక మండలి తీసుకున్న నిర్ణయాలను పున్హ సమీక్షించాలని, యూనివర్సిటీ అధ్యాపకులను గ్రూప్‌లుగా విభజించి, తగాదాలను ప్రోత్సహిస్తున్న నవీన్ మిట్టల్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నూతన హాస్టల్ భవనాలను నిర్మించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి కోరారు. యూనివర్సిటీలో ఖాళీగా వున్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసేవిధంగా చుడాలని వారన్నారు. కార్యక్రమంలో కుషాల్ దేవ్, వంశీ, తరుణ్, ఖలీల్, విష్ణు వర్ధన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

గంగ జమున తెహజీబ్‌గా సర్వమత పండుగలు

- 9ఏండ్లలో ఆలయాల అభివృద్ధి కి 2500 కోట్ల కేటాయింపు
- ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యేలు గణేష్ బిగాల, బాజరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-విలేకరులు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా మసీద్‌లు, చర్చిలు, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ సిబంది పాల్గొన్నారు.

కంఠేశ్వర్:గంగ జమున తెహజీబ్‌గా సర్వమత పండుగలు తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్నారని, సర్వ మతాల సంరక్షకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని నీల కంఠేశ్వర ఆలయం, సిఎస్‌ఐ చర్చిలో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ఆలయాలు సరికొత్త వైభవాన్ని సంతరించుకొని ఆధ్యాత్మిక కేంద్రాలుగా విరజిల్లుతున్నాయని అన్నారు. అర్చకులకు వేతనాలు పెంచి వారి గౌరవాన్ని నిలిపారని, బ్రాహ్మణ సంక్షేమానికి బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి కృషిచేశారని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, జడ్పీ చైర్మన్ విఠల్ రావు, నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు, కంఠేశ్వర్ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిళ్ళ మహేష్, ప్రధాన కార్యదర్శి కులచారి సంతోష్, కోశాధికారి హరి బాబు, సభ్యులు, కార్యనిర్వహణాధికారి వేణు పాల్గొన్నారు.

నిజామాబాద్‌రూరల్:తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంలో మాధవ నగర్ సాయిబాబా ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో గౌరవ వేతనం పెంచిన ఆర్డర్ కాపీని, ప్రశంసా పత్రాలను అర్చకులకు, పంపిణీ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలోని ఆదాయ వనరులు లేని వేలాది ప్రాచీన చరిత్రాత్మక దేవాలయాలలో నిత్య ధూప దీప నైవేద్యము పెట్టవారు లేక శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక 3645 ఆలయాలకు ఆర్థిక సహాయం వర్తింప చెయ్యడమే కాకుండ నెలకు అందించుచున్న రూ. 2500 రూ? 6000 లకు పెంచారన్నారు. దీప దూప నైవేద్య పథకమును రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రూ.6441 దేవాలయాలకు నెలకు రూ.10 వేల చొప్పున (రూ. 6000 అర్చకస్వామికి, రూ. 4000 దీప దూప నైవేద్యము) ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయము అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ ,, జడ్పిటిసి దాసరి ఇంద్రా లక్ష్మీ నరసయ్య , మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి , ఎంపీటీసీల ఫోరాం అధ్యక్షులు సాయిల్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మోహన్ రెడ్డి , నూడ డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:తెలంగాణలో సీఎం కేసీఆర్ అన్ని కులాలకు సముచిత న్యాయం చేస్తున్నారని, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని ధర్మారం బి హైవేపై ఉన్న క్యాథలిక్ చర్చి, నడిపల్లి గ్రామంలో ఉన్న సీఎస్ఐ చర్చిలలో ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా పాల్గొనిప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలు, అన్ని మతాలకూ సమాన ప్రాధాన్యం కల్పిస్తూ సర్వమత సమ్మేళనానికి నిదర్శనంగా నిలుస్తున్నారని అన్నారు. ధర్మారం గ్రామానికి ? 4 కోట్ల నిధులతో, గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామాలు, కుల సంఘ భవనాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నడిపల్లి నుండి మాధవ్ నగర్ వరకు కోట్ల రూపాయలతో సెంటర్ లైటింగ్ నిర్మించుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

క్రిస్మస్ పండగకు క్రైస్తవులకు ప్రేమవిందు ఏర్పాటు చేస్తున్నారని, కానుకలు పంపిణీ చేస్తున్నారని వివరించారు. క్రైస్తవుల కోసం హైదరాబాద్‌లో క్రైస్తవ సంక్షేమ భవనాన్ని నిర్మించేందుకు ఇటీవలే శంకుస్థాపన జరిగిందని గుర్తుచేశారు. హిందువులకు ముస్లింల పండగలకు కానుకలు ఇస్తూ తేనేటి విందులు ఏర్పాటుచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, జడ్పిటిసి దాసరి ఇందిరా లక్ష్మీ నర్సయ్య, మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరాం అధ్యక్షులు దండుగుల సాయిలు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు శక్కరి కోండ కృష్ణ, ఓడెం నర్సయ్య, పద్మారావు, యూసుఫ్, చర్చి పాస్టర్లు, క్రిస్టియన్ సోదరీమణులు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఉపసర్పంచ్లు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:మండల కేంద్రంలోని జామి మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షరాలు లోలపు గౌతమి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముస్లింల అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ రెడ్డి, ఇంచార్జ్ మండల పంచాయతీ అధికారి మైలారం గంగాధర్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు అజ్మతు హుస్సేన్, ఉప సర్పంచ్ పాలెపు చిన్న గంగారం, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జామా మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ముప్కాల్:బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజాకార్యక్రమలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ, అధికార పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, పంచాయితీ సెక్రటరీ విజయ్ కుమార్, అంగన్ వాడి టీచర్లు, ఐకేపీ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

ఎడపల్లి:తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ మండలంలోని జానకంపేట శివారులో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో యాగం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు వేణు, జూనియర్ అసిస్టెంట్ రఘు, తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు చిలుక నరసయ్య గొల్ల సాయిలు శ్రీరంగం కొండమచార్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


కంఠేశ్వర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త


బోధన్‌లో..

డిచ్‌పల్లి:తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్ పుర్ గ్రామంలోని ఇస్లాం పుర మస్జిద్‌లో ప్రత్యేక నమాజ్, ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్ జిద్ కమిటీ సభ్యులు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. త్వరలో సమస్య లో పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, జడ్పిటిసి దాసరి ఇంద్రా లక్ష్మీ నరసయ్య, మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరాం అధ్యక్షులు దండు గుల సాయిలు, కో ఆప్షన్ సభ్యులు షేక్ నయీమ్, ఖుర్షీద్, షేక్ నయీమ్, మోహమ్మద్ యూసఫ్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మోహన్ రెడ్డి , సీనియర్ నాయకులు శక్కరి కోండ కృష్ణ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు.

బోధన్:రాష్ట్రంలోని కులమతాలకతీతంగా అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ ఆయా వర్గాలకు చెందిన ఆలయాలకు సమాన ప్రాధినిధ్యం వహిస్తూ వారి అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తున్నది తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆరేనని బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమీర్ అన్నారు. పట్టణంలోని పలు ఆలయాలలో నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చిలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలతో పాటు క్రైస్తవుల సంక్షేమానికి ఎంతో అభివృద్ధి చేస్తుందని అన్నారు. క్రైస్తవ సోదరుల అభివృద్ధికి తనవంతు బాధ్యతగా నిధులు మంజూరు చేసి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం మస్‌బిన్ జమాల్ మసీదులో, పట్టణంలోని చక్రేశ్వర శివాలయం ఆలయంలో చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సాలూర మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ఎంపీపీ బుద్దె సావిత్రి, ఎంపీడీఓ పర్బన్న, బుద్దె రాజేశ్వర్ కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విఆర్ దేశాయి, వైస్ చైర్మన్ షకీల్, ఆలయ చైర్మన్ బీర్కూర్ శంకర్, మునిసిపల్ వైస్ చైర్మెన్ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.


డిచ్‌పల్లిలో..


నిజామాబాద్ రూరల్: మాధవనగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి


ముప్కాల్‌లో..